

ఆదివాసీ గిరిజన మహిళలతో మాట్లాడుతున్న ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగు రామన్న

## ఆదివాసీ, గిరిజనుల అభ్యున్నతే

# సీఎం కేసీఆర్ ధ్యేయం

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సామాన్యులను పట్టించుకోలే
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగు రామన్న
- బేల మండలంలో ప్రచారం

జైనథ్, నవంబర్ 3 : ఆదివాసీ, గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బేల మండలంలోని సాంగ్వి, పాటగూడ, జందా, సాంగ్వి(కే), సైద్‌పూర్, బోరేగావ్ దౌన, రేణిగూడ, తోయగూడ గ్రామాల్లో శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ షోలో పాల్గొన్నారు. గ్రామ గ్రామాన గిరిజన మహిళలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు వీర తిలకం దిద్దారు. గూడెంలో ఎమ్మెల్యే సందడి చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టో చూపిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని గ్రామస్తులను అభ్యర్థించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సామన్య ప్రజల గురించి ఎన్నడూ పట్టించుకోలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆర్థిక వ్యవస్థను పట్టిష్టపరిచి పేదలందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేశారన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతన్నను ఆదుకోవాలనే సంకల్పంతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే అని స్పష్టం చేశారు. అధికారం చేపట్టిన వెంటనే మ్యానిఫెస్టోలో పొందుపర్చిన హామీలను అమలు చేస్తామని తెలిపారు. మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, ఎమ్మెల్యేగా తనను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మనోహర్, ఎంపీపీ వనిత గంభీర్ ఠాక్రే, సతీశ్ పవార్, నాయకులు దేవన్న, తన్వీర్ ఖాన్, ప్రమోద్ రెడ్డి, గొడం సునీల్, పెందూర్ దేవన్న, పెందూర్ మోహన్, గేడం జగన్నాథ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఓటర్లకు ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తున్న జోగు రామన్న

# కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి..

**ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో చేరిన కాంగ్రెస్ నాయకులు**

ఖానాపూర్ రూరల్, నవంబర్ 3 : ఖానాపూర్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమారు 20 మంది శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో వారికి జాన్సన్ నాయక్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు కృషిచేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమురేశ్, ఉపసర్పంచ్ రూప్లానాయక్, మాజీ ఉప సర్పంచ్ పరశురాం, మురళి, దినేశ్, లింగాల సాగర్, ప్రేమ్ సింగ్, మంగ్యా నాయక్, రవి, విలాశ్, వినేశ్, నవీన్, వెంకన్న, లింగమూర్తి, ప్రశాంత్, కట్ట అశోక్, లింగాల అశోక్ పాలు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

# మూడోసారి కేసీఆరే సీఎం

- బీఆర్ఎస్ సర్కారుదే అధికారం
- ప్రతిపక్షాల మాటలు విని ఆగం కావద్దు
- నిర్మల్ నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- నర్సాపూర్(జీ) మండలంలో ప్రచారం



నర్సాపూర్ గ్రామంలో రోడ్‌షోలో మాట్లాడుతున్న నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

నర్సాపూర్(జీ), నవంబర్ 3 : సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తుందని, ఆయనే మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని నిర్మల్ నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నర్సాపూర్(జీ) మండలంలో శుక్రవారం మంత్రి అల్లోల విస్తృతంగా పర్యటించారు. తెంబుర్ని, అంజనితండా, కుస్లి గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఇంద్రకరణ్‌రెడ్డికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఆయనకు వీర తిలకం దిద్దారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతీ తండాను గ్రామ పంచాయతీగా చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే అందజేస్తామని తెలిపారు. రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నరకం బియ్యం అందిస్తామన్నారు. రైతుబంధు, ఆసరా పింఛన్లు పెంచుతామని వివరించారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. బీజేపీకి కులమత రాజకీయాలపై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ తరహా పథకాలు అమలవుతున్నాయా అన్న విషయాన్ని ప్రజలు ఆలోచించాలన్నారు. అక్రమంగా సంపాధించిన డబ్బుతో ప్రజలను ప్రలోబాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తెంబుర్ని గ్రామంలో ఎన్నికల ప్రచారానికి ముందు శివాలయంలో మంత్రి పూజలు నిర్వహించారు. భీమన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ తల్లికి పూలమాల వేశారు. నర్సాపూర్ (జీ)లో బీఆర్ఎస్ మైనార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు..

అంజనితండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాథోడ్ గంగారాం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. నర్సాపూర్‌లో పలువురు మైనార్టీ యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్న రామయ్య, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు కోండ్ర రమేశ్, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, గోపిడి గంగారెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఫసి మజార్, ఎండీ జాబిర్, బర్కుంట గంగారాం, అయిటి మహేశ్, అమరేందర్, గంగారం, సుధాన్, ప్రవీణ్, నడిపొల్ల రవి, నవీన్, సర్పంచ్ భూమేశ్, ఉప సర్పంచ్ సంతోష్, తండా సర్పంచ్ అంజనాబాయ్, శ్రీనివాస్, నర్సాపూర్ ఉప సర్పంచ్ సాయిచందర్, మహిళలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో యువ నాయకుడు అల్లోల గౌతమ్ రెడ్డి

# ఐకే రెడ్డి గెలుపునకు కృషి చేస్తాం

- బీఆర్ఎస్ పార్టీలో చేరిన సిద్ధాపూర్‌వాసులు
- కండువాలు కప్పి ఆహ్వానించిన అల్లోల గౌతమ్ రెడ్డి

నిర్మల్ అర్బన్, నవంబర్ 3 : అభివృద్ధి ప్రధాత నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గెలుపుకోసం సైనికుల్లా పని చేస్తామని సిద్ధాపూర్ కాలనీవాసులు ముక్త కంఠంతో అన్నారు. నిర్మల్ పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాయకులు ఆమెడ గజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి సుమారు 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అల్లోల గౌతం రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను సైతం అమలుచేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నిర్మల్ నియోజకవర్గం నుంచి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మూడోసారి గెలుస్తున్నారని, కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేశ్, అల్లోల తిరుపతి రెడ్డి, చనిగారపు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జాదవ్ అనిల్ సమక్షంలో చేరికలు

సొనాల, నవంబర్ 3 : బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సమక్షంలో ఎమ్మార్పీఎస్ సొనాల మండలాధ్యక్షుడు దినేశ్‌తో పాటు సభ్యులు లక్షణ్, సంతోష్, హరీశ్, సొన్న హరీశ్, జీవన్ పార్టీలో చేరారు. గురువారం రాత్రి నేరడిగొండలోని తన నివాసంలో జాదవ్ అనిల్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి, పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోజ రాజు, నరేందర్, అభిలాష్, హరీశ్, సుధీర్ రెడ్డి, సుగుణాకర్, సంతోష్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో బోథ్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాదవ్ అనిల్